# ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ డెస్క్‌టాప్‌ల పంపిణీ

**మహబూబ్ నగర్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ):** అరబిందో ఫార్మా ఫౌండేషన్ (అరబిందో ఫార్మా లిమిటెడ్ యొక్క దాతృత్వ విభాగం, అనుబంధ సంస్థలు) మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలకు 20 లక్షల వ్యయంతో 50 కంప్యూటర్ డెస్క్‌టాప్‌లను పంపిణీ నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లోఅరబిందో ఫార్మా లిమిటెడ్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఏవీఎస్ మల్లిఖార్జున్, అరబిందో ఫార్మా లిమిటెడ్ డిజిఎం టి .జనార్ధన్ రెడ్డి లుజిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి కి అంద చేశారు. ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ మౌలిక సదుపాయాలతో బలోపేతం చేయడం మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుపేద గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా కంప్యూటర్ లను అంద చేయడం పట్ల కలెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ను అభినందించారు. ఈకార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,పరిశ్రమల శాఖ జి.ఎం. యాదయ్య,అరబిందో ఫార్మా పౌండేషన్ అడ్మినిస్ట్రేటర్ పి.కె. ఎన్ .వి.గోవర్ధన్ రావు,సి. ఎం. ఓ సుధాకర్ రెడ్డితదితరులు ఉన్నారు.



కంప్యూటర్ డెస్క్టాప్‌లు కలెక్టర్‌కు అందజేస్తున్నా ఫార్మా ప్రతినిధులు

# నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ బంద్

- నేడు తెలంగాణ బంద్ కు పిలిపిచ్చిన బీసీలు
- స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి..
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, ఉమ్మడి గండీడ్ మండలం బీసీ సంఘాల నాయకులు

**మహమ్మదాబాద్,గండీడ్, అక్టోబర్ 17 ఆంధ్రప్రభ:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, ఉమ్మడి గండీడ్ మండలం బీసీ బంధువులు నేడు తెలంగాణ బంద్ కు పిలుపిచారు, ఉమ్మడి గండీడ్ మండలం పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, మరియు ప్రైవేటు విద్యాసంస్థలు,అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, కిరాణం,మరియు సూపర్ మార్కెట్స్,ఆటోలు,బస్సులు, మొదలగు వివిధ సంస్థ కార్యాలయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని పిలుపిచారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నేడు బీసీ సంఘాల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ బంద్ లో వివిధ కుల సంఘాలు, వివిధ యువజన సంఘాల సభ్యులు, మరియు వివిధ పార్టీ ల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని బీసీలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.



మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం.నారాయణ

# రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

**భూత్పూర్ అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ):** స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతూ విడుదలైన జీవోను న్యాయస్థానం నిలిపివేయడం విచారకరమని బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మేకల సత్యనారాయణ అన్నారు. బీసీల రిజర్వేషన్ పెంపునకు సంబంధించి ఎదురవుతున్న స వాళ్లను సంఘటిత పోరాటంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలోని మునిరంగ స్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నేటి రాష్ట్ర బంద్‌ను విజయ వంతం చేయాలని కోరారు.రిజర్వేషన్ల పెంపుపై బీజేపీ నాయకులు రాష్ట్రంలో ఒకమాట, కేంద్రం లో మరోమాట అనే ధోరణితో వ్యవహరిస్తుండటం దౌర్భాగ్యమన్నారు. ఈ అంశంపై తలెత్తిన న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో దశాబ్దాల తరబడి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో బిసి నాయకులు మురళీధర్ గౌడ్, సత్యనారాయణ, నారాయణ గౌడ్,రవీందర్, అశోక్ గౌడ్, వెంకట్ రాజు, గోవర్ధన్ గౌడ్, వేణు, మల్లేష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతూన్న బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మేకల సత్యనారాయణ

# సునితమ్మకు మద్దతు తెలపాలి

**- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



జూబ్లీహిల్స్ లో జోరుగా ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి,అక్టోబర్ 17 ( ఆంధ్రప్రభ):** హైదరాబాదులో హైదరాబాదులో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి.సునితమ్మకు మద్దతు ఇచ్చి గెలిపించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జోరుగా ప్రచారం వనపర్తి జిల్లా నుండి టిఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు జోరుగా ప్రచారం నిర్వహించారు రహ్మత్ నగర్ లోని ముస్లిం సోదరులను కలుసుకొని విజ్ఞప్తి చేశారు. ముస్లిం సోదరులకు కె.సి.ఆర్ అందించిన సంక్షేమ పథకాలు వివరించి సునితమ్మను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, భీమన్న, వనం రాములు, నరసింహ, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్ యాదవ్, గుడిసె మధు, వేణు యాదవ్, గోవింద్ యాదవ్, మద్దిలేటి యాదవ్, రామన్ గౌడ్, మూర్తి బాలరాజ్, పాతపల్లి గోవింద్, లాలు యాదవ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన గట్టయ్యను సన్మానించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నారాయణ

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ):** వనపర్తి జిల్లా పానగల్ మండలం దావూద్ ఖాన్ పల్లి కి చెందిన కొంకల గట్టయ్య నాయుడు కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ డా. కొంకల గట్టయ్య నాయుడు బాల్యం నుంచి స్వయంసేవక్ గా ఉంటూ విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి పట్టణ అధ్యక్షునిగా వనపర్తి బడ్డన బాగ్ ప్రముఖ్ గాఆఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసి తదానంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొందడంతో వివిధ క్షేత్రాల బాధ్యులు అభినందించడం జరిగిందని.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, పెద్దమందడి మండల అధ్యక్షులు ముప్పూరు చెన్నయ్య, వనపర్తి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపాగ్ చాణక్య, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ గట్టయ్యను సన్మానిస్తున్న నారాయణ

# మాజీ సర్పంచ్ అదృశ్యం.. కేసు నమోదు

**- ఎస్ ఐ నరేందర్**

**ఆత్మకూర్,అక్టోబర్ 17(ఆంధ్రప్రభ) :** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన. మాజీ సర్పంచ్ నల్లగొండ కృష్ణ ఈనెల 15వ తేదీన మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో . ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి . ఇంటికి వెళ్తూ అదృశ్యం అయ్యాడని . భార్య నల్లగొండ చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు . ఎస్ ఐ వి నరేందర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. వ్యక్తి ఆచూకీ తెలిసిన వాళ్లు ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ 8712670631 లేదా ఎస్ ఐ నరేందర్ 8712670630 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.



అదృశ్యమైన మాజీ సర్పంచ్ నల్లగొండ కృష్ణ (ఫైల్ ఫోటో)

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన సడలింపు పై హర్షం

**- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్నగర్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఎస్ తిరుపతి**

**బాలనగర్ అక్టోబర్ 17 ఆంధ్రప్రభ :** స్తానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న పోటీ చెయ్యవచ్చు మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఎస్ తిరుపతి ఒక ప్రకటన హర్షంవ్యక్తం చేశారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ధన్యవాదాలు తెలిపారుఈ నిర్ణయం వల్ల బీసీ లకే అధిక లాభంచేకూరుతుందని ఆయన పేర్కొన్నారు-దశాబ్దాలుగా ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారని నిబంధన తో అయోమయ పరిస్థితుల్లో ఉన్న బీసీ బిడ్డలుఇది మంచి విషయం అనే అంశమని ఈ సందర్భంగా ఆయన అన్నారుఅన్నిఅడ్డు తొలిగించి బీసీ సమాజానికి అలాగే ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది పిల్లలు కలిగి ఉన్న రాజకీయ నాయకులకు ఒక బాట చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఒక ప్రకటనలో తెలిపారు.



# సాహితీ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



విద్యార్థులు దీపావళి ఆకారంలో కూర్చొని ప్రదర్శన

**భూత్పూర్ అక్టోబర్ 17(ఆంధ్రప్రభ):** పట్టణంలోని సాహితీ పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలోవిద్యార్థులు దీపావళి ఆకారంలో కూర్చొని ప్రదర్శన ఇచ్చారు. అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు వినూత్నంగా తెలియజేసేలా విద్యార్థులు చేసిన ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది పండుగ సందర్భంగా విద్యార్థులు ఇండ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు సౌజన్య, అనురాధ, తిరుపతమ్మ, కల్పన, అనూష,ఆఫ్రీన్, కావేరి,జైనాబ్ ,సల్మా తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517489 | బాతుల ఆర్ రెడ్డి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్